ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 2 | సంచిక: 268 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శుక్రవారం 3 జనవరి 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి



తెలంగాణలో క్రీడాకారులకు
## ప్రోత్సాహం
### దీప్తి జివాంజికి సిఎం రేవంత్ అభినందనలు

**హైదరాబాద్, జనవరి 2 (ప్రభాత ఉదయం):** తెలంగాణ అమ్మాయి, పారిస్ పారాలింపిక్స్ పతక విజేత దీప్తి జివాంజి అర్జున అవార్డుకు ఎంపికైన సందర్భంగా దీప్తి జివాంజికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. పారాలింపిక్స్‌లో భారత్ తరపున కాంస్య పతకం సాధించిన తెలంగాణ యువ అథ్లెట్, వరంగల్ జిల్లా ముద్దుబిడ్డ దీప్తి జీవాంజి విశిష్ట క్రీడా పురస్కారం అర్జున అవార్డు 2024కు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. అంతర్జాతీయ, జాతీయ క్రీడల్లో సత్తా చాటే యువ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ప్రజా ప్రభుత్వ స్పోర్ట్స్ పాలసీలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి దీప్తికి రూ.1 కోటి నగదు బహుమతితో పాటు గ్రూప్-2 స్థాయి ప్రభుత్వ ఉద్యోగం, వరంగల్‌లో 500 గజాల స్థలం కేటాయించిన విషయం తెలిసిందే. తెలంగాణ యువ క్రీడాకారులు మరింతగా రాణించాలని, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, రాష్ట్ర వ్యాప్తంగా నిర్మితం కానున్న స్పోర్ట్స్ కాంప్లెక్సులు అందుకు దోహదపడతాయని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అలాగే, క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డుకు ఎంపికైన గుకేష్ (చెస్), హర్మన్ ప్రీత్ సింగ్ (హాకీ), ..మిగతా 2లో

# 14 నుంచే రైతు భరోసా పంపిణీ
### రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించే యోచన
### అసలుసిసలు సాగుదారులకే సాయం
### కేబినెట్ సబ్ కమిటీలో మరోమారు చర్చ



**హైదరాబాద్, జనవరి 2 (ప్రభాత ఉదయం):** రైతు భరోసాపై చర్చించిన కేబినేట్ సబ్‌కమిటీ ఇక సాగురైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించింది. మంత్రివర్గానికి చేయాల్సిన సిఫార్సులపై చర్చించేందుకు మంత్రివర్గ ఉపసంఘం గురువారం సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సాగు చేసే రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయించింది. రైతు భరోసాకు ఐటీ చెల్లింపు, భూమి పరిమితి పెట్టవద్దని కమిటీ అభిప్రాయపడింది. రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని సబ్ కమిటీ నిర్ణయించింది. అధికారుల సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా సాగు భూములు గుర్తించనున్నారు. జనవరి 5 నుంచి 7 వరకు దరఖాస్తులు తీసుకునే అవకాశముంది. సంక్రాంతి తర్వాత రైతు భరోసాను చెల్లిస్తామన్న ప్రభుత్వం.. నాలుగో తేదీన జరిగే మంత్రివర్గ సమావేశంలో దీనిపై తుది నిర్ణయం తీసుకోనుంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చైర్మన్‌గా, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబులు సభ్యులుగా ఏర్పాటైన ఉపసంఘం ఇప్పటికే పలు దఫాలుగా సమావేశమై చర్చించింది. రైతు భరోసా పంపిణీపై కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ పథకం అమలు విధి విధానాల కోసం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ.. గురువారం నాడు కీలక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో రైతు భరోసాకు సంబంధించి ..మిగతా 2లో



# క్రీడా అవార్డులు ప్రకటించిన కేంద్రం
### నలుగురికి మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న పురస్కారాలు
### డి.గుకేశ్, హర్మన్‌ప్రీత్ సింగ్, ప్రవీణ్ కుమార్, మను బాకర్‌ల ఎంపిక
### అర్జున అవార్డుకు 32మంది, ద్రోణాచార్య అవార్డుకు ఐదుగురి ఎంపిక
### అర్జున అవార్డుల్లో తెలుగమ్మాయిలు దీప్తి, యర్రాజీలకు చోటు

**న్యూఢిల్లీ, జనవరి 2 (ప్రభాత ఉదయం):** క్రీడా రంగంలో విశేష ప్రతిభకనబరిచిన క్రీడాకారులను అవార్డులతో కేంద్రం గౌరవించింది. భారత అత్యున్నత క్రీడా పురస్కారమైన మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న పురస్కారాలకు నలుగురిని ఎంపిక చేసిన కేంద్రం.. అర్జున అవార్డుకు 32మందిని, ద్రోణాచార్య అవార్డుకు ఐదుగురిని ఎంపిక చేసింది. భారత అత్యున్నత క్రీడా పురస్కారమైన మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 2024 ఏడాదికి గాను నలుగురు క్రీడాకారులను ఈ ప్రతిష్మాత్మక పురస్కారాలకు ఎంపిక చేసింది. చెస్ విభాగంలో డి.గుకేశ్, హాకీ విభాగంలో హర్మన్‌ప్రీత్ సింగ్, పారా అథ్లెట్ విభాగంలో ప్రవీణ్ కుమార్, షూటింగ్ విభాగంలో మను బాకర్‌ను ఈ అవార్డులు వరించాయి. అలాగే, 32మందిని అర్జున, ఐదుగురికి ద్రోణాచార్య పురస్కారాలకు ఎంపిక చేశారు. అర్జున పురస్కారాలు దక్కించుకున్నవారిలో 17మంది పారా అథ్లెట్స్ ఉండటం విశేషం. జనవరి 17న ఉదయం ..మిగతా 2లో

# రైతు భరోసాపై షరతులా..?
### సీఎం రేవంత్‌రెడ్డిపై ఎమ్మెల్సీ కవిత ఫైర్




**హైదరాబాద్, జనవరి 2 (ప్రభాత ఉదయం):** రైతు భరోసా పథకానికి షరతులు, నిబంధనలు విధిస్తూ సీఎం రేవంత్ రెడ్డి అన్నదాతకు సున్నం పెట్టే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా పథకం అమలుకు నిబంధనలను పెట్టడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. రైతులకు షరతులు విధించడమేంటని ప్రశ్నించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న ప్రభుత్వాన్ని అడుక్కోవాలా అని నిలదీశారు. ఎటువంటి నిబంధనలను విధించకుండా బేషతరుగా రైతులందరికీ రైతు భరోసా నిధులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. గురువారం నాడు తన నివాసంలో జరిగిన బోధన్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ రైతు భరోసా పథకానికి కూడా దరఖాస్తులను స్వీకరించాలని ప్రభుత్వం నిర్ణయించడం దారుణమని అన్నారు. ఇప్పటికే ప్రజా పాలన దరఖాస్తుల పేరిట ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరించిన విషయాన్ని గుర్తు చేసిన ఎమ్మెల్సీ కవిత ఇంకెన్ని దరఖాస్తులు తీసుకుంటారని ప్రశ్నించారు. రైతులను వ్యవసాయం చేసుకోనిస్తారా లేదా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటూ తిప్పలు పెడుతారా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. కేసీఆర్ రైతాంగాన్ని కడుపులో పెట్టుకొని కాపాడుకున్నారని, ..మిగతా 2లో

# బీసీల పేరుతో కవిత రాజకీయ డ్రామా
### ముందు బిసికి పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలి.. పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్



**హైదరాబాద్, జనవరి 2 (ప్రభాత ఉదయం):** కవిత రాజకీయంగా తన ఉనికిని కాపాడుకోవడం కోసం బీసీలపై కపట ప్రేమను ప్రదర్శిస్తోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ పాలనలో బీసీలను అడుగడుగున అణగదొక్కి.. ఇప్పుడు బీసీ జపం చేయడం దెయ్యాలు వేదాలు వల్లించిన్నట్లుగా ఉందని విమర్శించారు. బీసీ ధర్నా చేయాలని నిర్ణయించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బీసీలకు బీఆర్ఎస్ పాలనలో చేసిన అన్యాయాలపై సమాధానం చెప్పిన తర్వాత, ధర్నా చేయాలన్నారు. ఈ మేరకు పలు ప్రశ్నలతో ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన కవిత బీసీల పేరిట కపట నాటకం మొదలు పెట్టారని విమర్శించారు. పదేండ్లు బీసీలను పట్టించుకోకుండా.. ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తోందన్ని ÷ర్?అయ్యాడు. 'బీసీలకు అన్యాయం చేసి గొంతు కోసింది బీఆర్ఎస్ పార్టీ. లిక్కర్ స్కాంలో మరకంటించుకున్న కవిత దాన్ని పోగొట్టుకోవడానికి బీసీ డ్రామా చేస్తుంది. ఫస్ట్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా బీసీ నేతకు అవకాశం ఇవ్వండి.. తర్వాత ధర్నా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ బీసీలకు పెద్దపీట వేస్తుందనడానికి నిదర్శనం నాకు పీసీసీ చీఫ్?గా పదవి ఇచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి ..మిగతా 2లో

# సిఎంఆర్ కాలేజీ హస్టల్‌లో రహస్య చిత్రీకరణ
### విద్యార్థుల ఆందోళనపై మహిళా కమిషన్ స్పందన
### సుమోటాగా కేసు నమోదు...నివేదిక ఇవ్వాలని కమిషనర్‌కు ఆదేశం
### వార్డెన్‌ను తొలగించామన్న ప్రిన్సిపాల్



2

# ట్రాఫిక్ జామ్‌లో ఆసియాలోనే బెంగళూరు టాప్
### 132 గంటలు రద్దీ వల్ల రోడ్లపైనే వాహనాలు



**న్యూఢిల్లీ, జనవరి 2 (ప్రభాత ఉదయం):** మన దేశంలో ట్రాఫిక్ జామ్ అంటే ముందుగా గుర్తొచ్చేది కర్ణాటక రాజధాని బెంగళూరు మహానగరమే. స్వల్ప దూరానికే గంటలు గంటలు వేచి చూడటం నగర పౌరులకు నిత్యం అనుభవమే. వాహనాల ట్రాఫిక్‌తో ప్రయాణం నరకప్రాయంగా ఉండే నగరాల జాబితాలో బెంగళూరుది దేశంలోనే అగ్రస్థానం. ఇప్పుడు ట్రాఫిక్ జామ్ పరంగా ఆసియాలోనే టాప్ 10 నగరాల జాబితాలో బెంగళూరు మొదటిస్థానంలో నిలిచింది. టామ్‌టామ్ ట్రాఫిక్ ఇండెక్స్ 2023 ప్రకారం.. ఆసియాలోనే అత్యంత రద్దీగా ఉండే టాప్ 10 నగరాల జాబితాలో బెంగళూరు తొలి స్థానంలో నిలిచింది. ఇక్కడ పీక్ అవర్స్‌లో కేవలం 10 కిలోమీటర్ల దూరానికే ఏకంగా 28 నిమిషాల 10 సెకన్ల సమయం పడుతుంది. అంటే ఈ టెక్‌హబ్‌లోని నివాసితులు ఏటా దాదాపు 132 గంటలపాటు ట్రాఫిక్ జామ్‌లోనే చిక్కుకుపోతారు. అందుకు కారణంగా బెంగళూరులో రద్దీకి తోడు నగరం వేగంగా విస్తరిస్తుండటమే. దక్షిణ, ఉత్తర భారతదేశంలోని చాలా రాష్ట్రాల ప్రజలు ఎక్కువగా బెంగళూరుకే వెళ్తుంటారు. ఐటీ కంపెనీల్లో ఉద్యోగాలు చేస్తూ అక్కడే నివసిస్తుంటారు. దీంతో పట్టణం కూడా బాగా విస్తరిస్తోంది. మరోవైపు ఈ సిలికాన్ సిటీలో ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టేందుకు పాలకులు ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం రావడం లేదు. నగర రోడ్లలో ప్రయాణం నరకయాతంగా ..మిగతా 2లో



### చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభోత్సవం
# తేదీ ఖరారు

**హైదరాబాద్, జనవరి 2 (ప్రభాత ఉదయం):** చర్లపల్లి రైల్వే టెర్మినల ప్రారంభోత్సవం తేదీ ఖరారైంది. జనవరి 6వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా రైల్వే టెర్మినల్‌ను ప్రారంభించనున్నారు. రూ.413 కోట్లతో ఏర్పాటు చేసిన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను గతేడాది డిసెంబర్ 28 ప్రారంభించేందుకు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఏర్పాట్లు చేశారు. అయితే మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి చెందడంతో కార్యక్రమం వాయిదా పడింది. మాజీ ప్రధాని మృతి కారణంగా వారం రోజులపాటు కేంద్ర ప్రభుత్వం సంతాప దినాలు ప్రకటించింది. ఈ మేరకు కార్యక్రమం వాయిదా పడింది. అయితే తాజాగా జనవరి 6వ తేదీన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది.

# సిఎంఆర్ కాలేజీ హాస్టల్‌లో రహస్య చిత్రీకరణ

హైదరాబాద్, జనవరి 2 (ప్రభాత ఉదయం): మేడ్చల్ సీఎంఆర్ కాలేజీలో బాత్రూంలో దశ్యాలను చిత్రీకరించారని బుధవారం విద్యార్థినులు ధర్నాకు దిగిన వ్యవహారంలో వివాదం చెలరేగింది. దీంతో తెలంగాణ మహిళా కమిషన్ సుమోటోగా స్పందించింది. కాలేజీ ఘటనపై తక్షణమే నివేదిక సమర్పించాలని సైబరాబాద్ కమిషనర్‌కు మహిళా కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. అమ్మాయిల బాత్ రూమ్‌లలో కెమెరాలు పెట్టి 300కు పైగా అశ్లీల వీడియోలు తీసినట్లుగా వచ్చిన మీడియా కథనాలపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. మరోవైపు ఈ ఘటనపై విద్యార్థినిలు, విద్యార్థి సంఘాల నేతలు ఆందోళనకు దిగారు. కళాశాలల చైర్మన్ గోపాల్ రెడ్డి విద్యార్థి సంఘాల నేతలతో చర్చలు జరిపారు. కాగా సీఎంఆర్ కాలేజీ ఘటనపై యాజమాన్యం నుంచి ఎలాంటి ఫిర్యాదు అందలేదని మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రుల ఫిర్యాదుతో దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.మేడ్చల్ సీఎంఆర్ కాలేజీ లేడీస్ హాస్టల్ బాత్ రూమ్‌లో విద్యార్థినుల నగ్న వీడియోలు చిత్రీకరించారని స్టూడెంట్స్ చేస్తోన్న ఆందోళనపై ఆ కాలేజీ ప్రిన్సిపాల్ నారాయణ స్పందించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..విద్యార్థినులు బుధవారం మధ్యాహ్నం తమకు కంప్లైంట్ చేశారని ఆయన తెలిపారు. కుకింగ్ డిపార్ట్‌మెంట్‌లోని కొందరు అనుమానితులను ఇప్పటికే పోలీసులు అదుపులోకి తీసుకున్నారని చెప్పారు. వార్డెన్ టర్మినేట్ చేయాలని విద్యార్థులు డిమాండ్ చేశారని.. వారి కోరిక మేరకు హాస్టల్ వార్డెన్ ను విధుల నుండి తొలగించామన్నారు. ఈ విషయంలో అండగా ఉంటామని విద్యార్థునులకు హామీ ఇచ్చామని.. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. హాస్టల్ సీసీ టీవీ ఫుటేజ్ పోలీసులకు ఇచ్చామని.. పోలీసుల విచారణకు పూర్తిగా సపోర్ట్ చేస్తామన్నారు. ఘటన నుండి హాస్టల్ వార్డెన్ ప్రీతిని మేం తప్పించినట్లు తప్పుడు ప్రచారం జరుగుతోందని.. ఇప్పటికే మేం ఆమెను టర్మినేట్ చేశామని పేర్కొన్నారు. ఈ ఘటనపై ఐదుగురు లేడి సీనియర్ స్టాఫ్‌తో కమిటీ వేసి విచారణ జరిపిస్తున్నామని తెలిపారు. స్టూడెంట్స్ మా పిల్లలతో సమానమని.. వారి భద్రతే మాకు ముఖ్యమన్నారు. నిందితులు ఎవరైనా సరే సీరియస్ యాక్షన్ తీసుకొంటామని స్పష్టం చేశారు. హాస్టల్ బాత్ రూమ్‌లో మొబైల్ ఫోన్లు పెట్టి తమ నగ్న వీడియోలు చిత్రీకరిస్తున్నారంటూ సీఎంఆర్ కాలేజీ విద్యార్థునులు బుధవారం ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. స్టూడెంట్స్‌కు మద్దతుగా విద్యార్థి సంఘాలు రంగంలోకి దిగి.. కాలేజీ ఎదుట ఆందోళన చేస్తున్నాయి. ఈ ఘటనపై దర్యాప్తు మొదలుపెట్టిన పోలీసులు.. హాస్టల్ కుకింగ్ డిపార్ట్‌మెంట్‌లో కొందరిని అదుపులోకి తీసుకున్నారు. వారి మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని పరిశీలిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.



## కొత్త సంవత్సరంలో కొత్తకోట ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

### వైభవంగా వెంకటగిరి వెంకన్న కల్యాణం

కొత్తకోట, జనవరి 2(ప్రభాత ఉదయం) కొత్తకోట పట్టణ సమీపంలో వెంకటగిరి క్షేత్రంలో వెలిసిన శ్రీ భూలక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణం వైభోగంగా నిర్వహించడం జరిగింది. పూజలు అనంతరం అమ్మవారికి మంత్రోచ్చరణల మధ్య మేళ తాళాలతో స్వామివారి కళ్యాణం గురువారం నాడు అంగ రంగ వైభవంగా జరిగింది.నూతన సంవత్సరం సందర్భంగా కొత్తకోట పట్టణ ప్రాంతానికి చెందిన భక్తులు గురువారం వెంకటగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణంలో పాల్గొని కొత్తకోట ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.శోభయమానంగా అలంకరించి కళ్యాణ మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.కళ్యాణోత్సవంలో జిలకర బెల్లం తదితర పూజలు అనంతరం అమ్మవారికి మంగళసూత్రధారణ జరిపించారు.స్వామి వారి జన్మ నక్షత్రం శ్రావణ నక్షత్రం రోజున వెంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తి విగ్రహాలను ఆలయం అర్చకులు పట్టు వస్త్రాలతో అలంకరణ చేసి కళ్యాణ మండపంలో అర్చకుల పేద మంత్రాలతో కళ్యాణం వైభవంగా నిర్వహించారు.సింగరా ఆచార్యులు, కిట్టు స్వామి, అమిత్ స్వాములు స్వామివారి కళ్యాణాన్ని నిర్వహించారు.ఆలయ గర్భగుడి నుండి ఉత్సవ మూర్తి విగ్రహాలని కళ్యాణ మండపం వద్దకు తీసుకువచ్చి కళ్యాణం నిర్వహించిన తర్వాత పల్లకిలో కూర్చోబెట్టి పూజలు చేసి వెంకటేశ్వర స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు.స్వామి వారి భక్తులు పల్లకి సేవతో గోవింద నామస్మరణల మధ్య భుజాలపై పల్లకిని మోస్తూ ఆలయం చుట్టూ భక్తులు పెద్ద సంఖ్యలో ప్రత్యక్షణాలు చేస్తూ పల్లకి సేవలు వైభవంగా నిర్వహించారు. కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు వివిధ గ్రామాల నుండి భక్తులు పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కళ్యాణ కార్యక్రమంలో గొల్ల బాబు, వేముల శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ రెడ్డి, బలిజేపల్లి శ్రీనివాసులు శెట్టి, ధన్వాడ వెంకటేష్, గాయత్రి శేఖర్, గంగు బాల్ రెడ్డి, కోట్ల జగన్, మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి, పాలెం రాంబాబు రెడ్డి, సంబరి భాస్కర్, బాలయ్య గారి రాజు, బలిజేపల్లి జ్యోతి, ఇంద్ర దేవి, అనిత, బీమా సునీత తదితరులు కుటుంబలు కళ్యాణంలో పాల్గొన్నారు.

## నేడు రామాంజపూర్‌లో విద్యుత్ సరఫరాలో అంతరాయం



శంషాబాద్, జనవరి 2(ప్రభాత ఉదయం) రామంజపూర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో శుక్రవారం ఉదయం 10.00 గంటల నుండి 13.00 వరకు, మద్యాహ్నం 14.00 గంటల నుండి 17.00 వరకు ఫీడర్ నిర్వహణ కోసం కింది ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ రెడ్డి తెలిపారు. ఈ విద్యుత్ ఫీడర్ పరిధిలోని ప్రాంతాలైన కవేలిగూడ, రామంజపూర్, బోటి గూడ, రామంజపూర్ తాండ లలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ రెడ్డి తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఎంత రాయానికి సహకరించాలని ఆయన కోరారు.

## పీఆర్టీయు తెలంగాణ జిల్లా మహిళ కన్వీనర్‌గా జమున



గద్వాల టౌన్, జనవరి 2(ప్రభాత ఉదయం) పీఆర్టీయు తెలంగాణ జిల్లా మహిళ కన్వీనర్ గా జమునను నియమిస్తూ ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పర్వతి సత్యనారాయణ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. గద్వాలలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్న జమున నియామకం పట్ల ఆ సంఘం రాష్ట్ర అసోసియేట్ సహ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు తిమ్మప్ప, ప్రధాన కార్యదర్శి యోగేందర్, సభ్యులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగులకు నూతన పెన్షన్ విధానం రద్దు కై పోరాడేందుకు తన మొదటి ప్రాధాన్యత ఇస్తానని, మహిళా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో తన వంతుగా కృషి చేస్తానని మహిళ కన్వీనర్ జమున పేర్కొన్నారు.

## ట్రాఫిక్ జామ్‌లో ఆసియాలోనే బెంగళూరు టాప్

మొదటి పేజీ తరువాయి...

మారిపోయింది. ఇక పీక్స్ అవర్స్, హాలిడేస్‌లో ట్రాఫిక్‌ను తప్పించు కోవడం పెద్ద టాస్క్‌గా మారింది. ఇక ఈ జాబితాలో బెంగళూరు తర్వాత పూణె రెండో స్థానంలో నిలిచింది. ఇక్కడ 10 కిలోమీటర్ల దూరానికి 27 నిమిషాల 50 సెకన్ల సమయం పడుతోంది. ఆ తర్వాత ఫిలిప్పీన్స్‌లోని మనీలా (27 నిమిషాల 20 సెకన్లు) , తైవాన్‌లోని తైచుంగ్ (26 నిమిషాల 50 సెకన్లు), జపాన్‌లోని సప్పోరో (26 నిమిషాల 50 సెకన్లు), తైవాన్‌లోని (26 నిమిషాలు), జపాన్‌లోని నగోయా (24 నిమిషాల 20 సెకన్లు), ఇండొనేషియాలోని జకార్తా (23 నిమిషాల 20 సెకన్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. టామ్‌టామ్ ట్రాఫిక్ సూచిక 6 ఖండాల్లోని 55 దేశాల్లో ఉన్న 387 నగరాల మీద రీసెర్చ్ చేసి నివేదిక విడుదల చేసింది. నగరాల్లో సగటు ప్రయాణ సమయం, ఇంధన ఖర్చులతోపాటు మరికొన్ని అంశాలను ఆధారంగా చేసుకొని నివేదికను సిద్ధం చేసింది. ఇక ప్రపంచ వ్యాప్తంగా చూస్తే యూకేలోని లండన్ అత్యంత నెమ్మదిగా వాహనాలు కదిలే నగరంగా నిలిచింది. ఇక్కడ సగటున 10 కిలోమీటర్ల దూరానికి 37 నిమిషాల 20 సెకన్ల సమయం పడుతుంది.

## 14 నుంచే రైతు భరోసా పంపిణీ

మొదటి పేజీ తరువాయి...

మంత్రివర్గ సభ్యులు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రైతు భరోసా ఎవరికి ఇవ్వాలి.. ఎంతమేర భూమికి ఇవ్వాలి.. ఈ పథకానికి సంబంధించిన నిధులు రైతుల ఖాతాల్లో ఎప్పటి నుంచి జమ చేయాలి.. అనే అంశాలపై సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో పంట పండించే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని చర్చించారు. అలాగే.. రైతు భరోసా కోసం రైతుల నుంచి అప్లికేషన్స్ తీసుకోవాలని నిర్ణయించారు. జనవరి 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు దరఖాస్తులు తీసుకోవాలని నిర్ణయించారు. అయితే, ఈ తేదీలను ఇంకా ఖరారు చేయలేదు. ఇక జనవరి 14వ తేదీన సంక్రాంతి పర్వదినం సందర్భంగా.. రైతుల ఖాతాల్లో రైతు భరోసా పథకం నిధులు జమ చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

## బీసీల పేరుతో కవిత రాజకీయ డ్రామా

మొదటి పేజీ తరువాయి...

నేతృత్వంలో ప్రభుత్వం బీసీ సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుంటున్నం. వారికి మరింత ప్రయోజనకరంగా ఉండేలా సలహాలు, సూచనలు ఇవ్వాల్సింది పోయి ధర్నా చేపట్టడం దురదృష్టకరం. బీసీల అభివృద్ధి కోసం పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన చర్యలు, ప్రస్తుతం ఏడాది కాంగ్రెస్ ప్రజా పాలనలో చేపట్టిన చర్యలపై కవిత బహిరంగ చర్చకు సిద్ధమా' అని పీసీసీ చీఫ్ సవాల్ చేశారు.

## తెలంగాణలో క్రీడాకారులకు ప్రోత్సాహం

మొదటి పేజీ తరువాయి...

ప్రవీణ్ కుమార్ (ప్యారా అథెటిక్స్), మను బాకర్ (షూటింగ్)లకు సైతం సీఎం రేవంత్ కంగ్రాట్స్ చెప్పారు. వీరితో పాటు 2024కు సంబంధించి వివిధ క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అర్జున, ద్రోణాచార్య అవార్డులకు ఎంపికైన క్రీడాకారులు, కోచ్‌లకు కూడా రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు.

## రైతు భరోసాపై షరతులా..?

మొదటి పేజీ తరువాయి...

కానీ ఈ కాంగ్రెస్ నాయకులు రైతాంగాన్ని కుదేలు చేస్తున్నారని అన్నారు. రైతు భరోసాకు షరతులు, నిబంధనలు పెట్టి పెట్టుబడి సాయాన్ని ఎగవేసే ప్రయత్నం చేస్తున్నారని ఎండగట్టారు. రైతు సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసిందని అన్నారు. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేక ఏర్పడిందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ఏడాది పాలనలోనే కాంగ్రెస్ పార్టీ తీవ్ర వ్యతిరేకత మూటగట్టుకుందని తెలిపారు. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు అన్యాయం చేస్తున్నదని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి చేతులెత్తేశారని, దాంతో ప్రజలు ఆ పార్టీ నాయకులపై గుర్రుగా ఉన్నారని తెలిపారు. మహిళలకు నెలకు రూ 2500 ఇస్తామని, 18 ఏళ్లు నిండిన ఆడబిడ్డలకు స్కూటీలు ఇస్తామని, కళ్యాణ లక్ష్మీ కింద తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ నమ్మించి మోసం చేసిందని ధ్వజమెత్తారు. రుణమాఫీ పేరిట రైతులను మోసం చేసిన సీఎం రేవంత్ రెడ్డి%ా% ఇప్పుడు రైతు భరోసాకు షరతులు విధించే ప్రయత్నిస్తూ దగా చేస్తున్నారని చెప్పారు. హామీల అమలుపై ప్రతీ ఒక్కరు గళమెత్తాల్సిన అవసరం ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు లేవనెత్తి ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని అన్నారు. ముఖ్యంగా గతంలో కేసీఆర్ అమలు చేసిన పథకాలు, కార్యక్రమాల వల్ల కలిగిన ప్రయోజనాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని వివరించారు. త్వరలో స్థానిక సంస్థలు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా నడవాలని సూచించారు. కేసీఆర్, తాము అండగా ఉంటామని, స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని అన్నారు. ఈ సమావేశంలో బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి అయేషా ఫాతిమా, నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ గుప్తా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడా అవార్డులు ప్రకటించిన కేంద్రం

మొదటి పేజీ తరువాయి...





11గంటలకు రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు చేసే ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా వీరంతా పురస్కారాలను అందుకుంటారని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడామంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో వెల్లడించింది.భారత స్వాతంత్య్రం వచ్చాక.. ఒకే ఒలింపిక్ గేమ్స్‌లో రెండు పతకాలు సాధించిన తొలి అథ్లెట్‌గా మను బాకర్ ఘనత సాధించింది. 2024 పారిస్ ఒలింపిక్స్ షూటింగ్ వ్యక్తిగత విభాగంతోపాటు మిక్స్‌డ్ డబుల్స్‌లో కాంస్యాలను సొంతం చేసుకుంది. తొలి జాబితాలో ఆమె పేరు లేకపోవడంతో తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చాయి. ఇప్పుడు ప్రకటించిన జాబితాలో పేరు ఉండటంతో క్రీడాభిమానులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ విజేతగా నిలిచి చరిత్ర సృష్టించిన గుకేశ్‌కు ఖేల్ రత్న అవార్డు వరించింది. ఫైనల్‌లో చైనా ప్లేయర్‌పై అద్భుత విజయంతో ఛాంపియన్‌గా నిలిచాడు. ఒలింపిక్స్‌లో వరుసగా భారత్ రెండో పతకం సాధించడంలో హాకీ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ కీలక పాత్ర పోషించాడు. పారాలింపిక్స్‌లో ప్రవీణ్ కుమార్ హై జంప్ విభాగంలో బంగారు పతకం సాధించాడు. ఇక అర్జున అవార్డులు దక్కిన వారిలో ఇద్దరు తెలుగు అమ్మాయిలు ఉన్నారు. జ్యోతి యర్రాజి (అథెటిక్స్),దీప్తి జువ్వాంజి ఉన్నారు. ఇక మిగిలిన వారిలో అన్ను రాణి (అథెటిక్స్), నీతు (బాక్సింగ్), స్వీటీ బురా (బాక్సింగ్), అవంతిక అగర్వాల్ (చెస్), సలీమా (హాకీ), అభిషేక్ (హాకీ), సంజయ్ (హాకీ), జర్మన్‌ప్రీత్ సింగ్ (హాకీ), సుఖ్‌జీత్ సింగ్ (హాకీ) స్వప్నిల్ సురేష్ కుసాలే (షూటింగ్), సరబ్‌జోత్ సింగ్ (షూటింగ్), అభయ్ సింగ్ (స్క్వాష్), సజన్ ప్రకాశ్ (స్విమ్మింగ్),అమన్ (రెజ్లింగ్),రాకేశ్ కుమార్ (పారా ఆర్చర్),ప్రీతి పాల్ (పారా అథ్లెటిక్స్),అజీత్‌సింగ్ (పారా అథ్లెటిక్స్),సచిన్ సర్జేరావు ఖిలారి (పారా అథ్లెటిక్స్),ప్రణవ్ సూర్మ (పారా అథ్లెటిక్స్),హెచ్. హోకాటో సీమ(పారా అథ్లెటిక్స్), సిమ్రాన్ (పారా అథ్లెటిక్స్), నవ్‌దీప్ (పారా అథ్లెటిక్స్), నితీశ్ కుమార్ (పారా బ్యాడ్మింటన్), తులసీమతి మురుగేశన్ (పారా బ్యాడ్మింటన్), నిత్య శ్రీ సుమతి శివన్ (పారా బ్యాడ్మింటన్) మనీశా రాం దాస్ (పారా బ్యాడ్మింటన్), కపిల్ పర్మార్ (పారా జుడో),మోనా అగర్వాల్ (పారా షూటింగ్) రుబినా ఫ్రాన్సిస్ (పారా షూటింగ్), అర్జున అవార్డ్స్ (లైఫ్‌టైమ్), సుచా సింగ్ (అథెటిక్స్), మురళీకాంత్ రాజారాం పెట్కర్ (పారా స్విమ్మింగ్) ఉన్నారు. ఇక ద్రోణాచార్య అవార్డులు (కోచ్‌లు) దక్కించుకున్న వారిలో సుభాష్ రాణా (పారా షూటింగ్), దీపాలీ దేశ్‌పాండే (షూటింగ్), సందీప్ సంగ్వాన్ (హాకీ), లైఫ్‌టైం కేటగిరీలో.. మురళీధరన్ (బ్యాడ్మింటన్), అర్మాండో ఆగ్నెలో కొలాకో (ఫుట్‌బాల్) ఉన్నారు.

## శ్రీశ్రీశ్రీ భూతనాథ అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి 25,116 ఆయనవిరాళం

కొత్తకోట, జనవరి 2(ప్రభాత ఉదయం) కొత్తకోట పట్టణంలో అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో జాతీయ రహదారికి అనుకుని అయ్యప్ప జంక్షన్ లో నిర్మిస్తున్న శ్రీ భూతనాథ అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి కొత్తకోట పట్టణం లో ప్రముఖ చిన్న పిల్లల వైద్యులుల, మాజీ జడ్పీటీసీ సభ్యులు డాక్టర్ పి.జె బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకున్న సన్ రైజర్స్ వాకర్స్ క్లబ్ సభ్యులు శ్రీ భూతనాథ అయ్యప్ప ఆలయ నిర్మాణానికి 25,116 రూపాయల విరాళాన్ని అయ్యప్ప సేవాసమితి వ్యవస్థపకులు గోపాలకృష్ణ గురుస్వామి, అయ్యప్ప సేవాసమితి అధ్యక్షులు ధూపం నాగరాజు కి అందజేశారు. డాక్టర్ పి.జె బాబు తో పాటు సన్ రైజర్స్ వాకింగ్ సభ్యులు న్యాయవాది రాములు యాదవ్, వినోద్ సాగర్, పట్టణ ప్రముఖులు పాపయ్యగారి చంద్రశేఖర్ రెడ్డి, గుంద్రాతి వామన్ గౌడ్‌లు పాల్గొని అయ్యప్ప సేవాసమితి సభ్యులు విశ్వానాథం గంగాధర్, పోగాకు అనీల్ కుమార్, సత్యం సాగర్, భీమ కిషోర్‌లకు అందజేశారు. సేవాసమితి కమిటీ తరపున గోపాలకృష్ణ గురుస్వామికి శాలువాతో సన్మానించి ఆశీర్వదించి ధన్యవాదాలు తెలియజేశారు.



మాజీ జెడ్‌పిటిసి సభ్యులు డాక్టర్ పి జె బాబును సన్మానిస్తున్న అయ్యప్ప స్వాములు



రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ ను కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి పూల మొక్కను బహుకరిస్తున్న మాజీ కౌన్సిలర్ కె.ఎస్ దయానంద్, చిత్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ ముజమ్మిల్ అహ్మద్ లు



రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ ను కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న యువజన కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొండకళ్ల నాగేందర్రెడ్డి, రాజేంద్రనగర్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, తదితరులు.

- బుద్వేల్, ప్రభాత ఉదయం

## ప్రకాష్ గౌడ్, జ్ఞానేశ్వర్‌లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నాగేందర్ రెడ్డి



రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొండకల్ల నాగేందర్ రెడ్డి



ముదిరాజ్ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ రాష్ట్ర అధ్యక్షులు బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను సన్మానించిన నాగేందర్ రెడ్డి

రాజేంద్రనగర్, జనవరి 2(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి ప్రకాష్ గౌడ్, ముదిరాజ్ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ లకు రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొండకల్ల నాగేందర్ రెడ్డి మర్యాదగాపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉపాధ్యక్షుడు చందు యాదవ్, ఉపాధ్యక్షుడు ఆకాష్ కుమార్, రాజేంద్రనగర్ మండల అధ్యక్షుడు మహేష్ కుమార్, నార్సింగి మండల అధ్యక్షుడు అమర్ రెడ్డి, బండ్లగూడ మండల అధ్యక్షుడు అజయ్,హరీష్ రెడ్డి ,బబ్లూ ముధిరాజ్, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.



## న్యాయస్థానాలు ప్రజలకు చేరువ కావాలి

### రంగారెడ్డి జిల్లా సెషన్ జడ్జి శశిధర్ రెడ్డి

### అద్దె భవనంలోకి మార్చిన నూతన కోర్టు సముదాయాన్ని ప్రారంభించిన రంగారెడ్డి జిల్లా సెషన్ జడ్జి శశిధర్ రెడ్డి

రాజేంద్రనగర్,జనవరి 02: నాయ వ్యవస్థ ద్వారా సత్వర న్యాయం అందించడమే తమ లక్ష్యమని రంగారెడ్డి జిల్లా సెషన్ జడ్జి శశిధర్ రెడ్డి పేర్కొన్నారు.రాజేంద్రనగర్ ఉప్పరపల్లి 8వ మెట్రోపాలిటన్ కోర్టు నూతనంగా ఉప్పరపల్లిలోని క్రికెట్ గ్రౌండ్‌లో నిర్మించిన అద్దె భవనంలోకి మార్చిన నూతన సముదాయాన్ని రంగారెడ్డి జిల్లా సెషన్ జడ్జి శశిధర్ రెడ్డి,ఫాస్ట్ ట్రాచ్ అదనపు జిల్లా న్యాయమూర్తి ఆంజనేయులు, మెజిస్ట్రేట్లు నీలిమ,అంకిత్ దర్వా, రాజుకిరణ్ లతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్జి శశిధర్ రెడ్డి మాట్లాడుతూ... న్యాయ స్థానాలు ప్రజలకు చెరువుగా ఉండే..కేసులు త్వరితగతన పరిష్కారమై కక్ష దారులకు సత్వరన్యాయం లభిస్తుంద న్నారు. ప్రజలకు న్యాయ వ్యవస్థపై నమ్మకం పోతే ప్రజాస్వామ్యం మనుగడ కష్టమని,ఆ పరిస్థితి తలెత్తకుండా న్యాయ వ్యవస్థ పనిచేసేలా అందరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఉప్పర్ పల్లిలోని 8వ మెట్రోపాలిటన్ కోర్టు సరిపోనందుకు మరో అద్దె భవనంలోకి మార్చడం జరిగి ందని వెల్లడించారు.కేసుల పరిష్కారంలో న్యాయవాదుల పాత్ర కీలకంగా ఉంటుందన్నారు.సామాన్యులకు సత్వర న్యాయం అందేలా న్యాయ వాదులు నిబద్ధతతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప్పరపల్లి కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శీలం వెంకట్ రెడ్డి,కార్యదర్శి శ్రీధర్, రాజశేఖర్, వెంకటేష్, నాయక్, కృష్ణ,ప్రతాప్ గౌడ్, భానుప్రియ,సీనియర్ న్యాయవాదులు, పోలీసులు, కోర్టు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.


# జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తా

**మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డి.. జర్నలిస్టులు సమాజం హితం కోసం పనిచేయాలి: బి ఆర్ ఎస్ నేత పి కార్తీక్ రెడ్డి**

**ఎమ్మెల్యే సబితారెడ్డి,పి.కార్తీక్ రెడ్డిలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రాజేంద్రనగర్ పాత్రికేల బృందం**


మాజీ మంత్రి సబితా రెడ్డికి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలుపుతున్న రాజేంద్రనగర్ సర్కిల్ జర్నలిస్టులు


బి ఆర్ ఎస్ నేత పి కార్తీక్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న రాజేంద్రనగర్ సర్కిల్ జర్నలిస్టులు


మాజీ మంత్రి సబితా రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టియుడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు ఏ భీమయ్య


మాజీ మంత్రి సబితా రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రాజేంద్రనగర్ సర్కిల్ టి యు డబ్ల్యు అధ్యక్షులు ఎం దామోదర్ రెడ్డి


రాజేంద్రనగర్,జనవరి 02(ప్రభాత ఉదయం) జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర మొదటి విద్యా శాఖ మంత్రి, మహేశ్వరం శాసన సభ్యురాలు పి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. గురువారం నూతన సంవత్సరం సందర్భంగా మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పి.కార్తీక్ రెడ్డిలను రాజేంద్రనగర్ సీనియర్ జర్నలిస్టుల బృందం నగరంలోని శ్రీనగర్ కాలనీలో గల మాజీ మంత్రి సబితా రెడ్డి సగృహానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల బృందం ప్రతినిధులు అప్పారెడ్డి గూడెం భీమయ్య, ఎం.దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ పాత్రికేల బృందం నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. రాజేంద్రనగర్ ప్రజలు, పాత్రికేయ బృందానికి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి,పి.కార్తీక్ రెడ్డి లు కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2025లో మీకు ఆనందకరమైన,ఆరోగ్యకరమైన జీవితం కలగాలని కోరుకుంటున్నానని అన్నారు.నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన వారిలో సీనియర్ జర్నలిస్టులు పి.సూర్యనారాయణ,మేక్కొండ ప్రేమ్ రాజ్, వర్కల చందు,పద్మారం వెంకటేష్,కోరని మహేష్ ,తదితరులు ఉన్నారు.


రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ ఎస్ఇ శ్రీరామ్ మోహన్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న 1104 యూనియన్ నాయకులు


రాజేంద్రనగర్ విద్యుత్ డివిజన్ డి ఈ రత్నాకరావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ఉద్యోగ సంఘం నాయకులు



విద్యుత్ ఉద్యోగుల సంఘం నేత ఎం భాస్కర్ రెడ్డి చేత నూతన సంవత్సర కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్న 1104 యూనియన్ నాయకులు


గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ లో ఏఈ రవీందర్ తో కలిపి నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్న యూనియన్ నాయకులు


మాజీ ఎంపీ కె కవితకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న టిఆర్ఎస్ పార్టీ నాయకుడు కావలి సతీష్

## ఎమ్మెల్సీ కవితను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సతీష్

శంషాబాద్,జనవరి 2( ప్రభాత ఉదయం) టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు శంషాబాద్ మున్సిపల్ టిఆర్ఎస్ పార్టీ నాయకుడు కావలి సతీష్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపల్ టిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు కావలి సతీష్ కల్వకుంట్ల కవితను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ పటిష్టం కోసం కృషి చేయాలని ఆమె సూచించినట్లు సతీష్ తెలిపారు. ఏడాది పాలనలో కాంగ్రెస్ పార్టీ పై ప్రభుత్వం పై విపరీతమైన వ్యతిరేకత వచ్చిందని సతీష్ అన్నారు. రాబోయే కాలంలో ప్రజలు టిఆర్ఎస్ పార్టీకి గట్టి మద్దతు తెలుపుతున్నారని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలతో విసిగిపోయిన ప్రజలు తిరిగి టిఆర్ఎస్ను బలపరుస్తున్నారని తెలిపారు.




కోడలు సాయికీర్తి (చిన్ను) తో 17 సంవత్సరాలకు ముందు నేడు ఫోటో లు తీసుకున్న సోమ శ్రీనివాస్

## మధుర జ్ఞాపకాలు

రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవుపల్లి డివిజన్ బాబుల్ రెడ్డి నగర్‌లో నివసించే వైశ్య సంఘం నాయకులు సోమ శ్రీనివాస్ గుప్తా తన బావ మరిది గట్టు రాజశేఖర్ - సంధ్య ల కూతురు తనకు వరుసకు కోడలు అయ్యే సాయి కీర్తి (చిన్ను) చిన్నగా ఉన్నప్పుడు 2008 లో ఫోటో తీసుకున్నారు. తిరిగి చిన్ను తో 2025 లో ఫోటో దిగి సోషల్ మీడియా లో పోస్ట్ చేశాడు. అది చూసిన నెటిజన్లు అహా ఏం ఫోటో అంటు సోమ శ్రీనివాస్ గుప్తా ను అభినందిస్తున్నారు.

- బుద్వేల్, ప్రభాత ఉదయం


వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలనా భవనంలో ఉ ద్యోగులు, శాస్త్రవేత్తలు అధ్యాపకులతో కలిసి నూతన సంవత్సర కేక్ కట్ చేస్తున్న ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య

## వ్యవసాయ విశ్వవిద్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

బుద్వేల్, డిసెంబరు2 (ప్రభాత ఉదయం): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని అత్యున్నత స్థాయి కి తీసుకువెళ్లడానికి సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు ఐఖ్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య అన్నారు. రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయం పరిపాలన భవనం ఆవరణలో గురువారం నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఉద్యోగులు, అధ్యాపకులు. శాస్త్ర వేత లతో కలసి కేక్ కట్ చేశారు. వ్యవసాయ రంగం పట్ల ప్రతి ఒక్కరు ఆసక్తిని పెంచుకునేలా కార్యచరణతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.



రాజేంద్రనగర్ లో గల ప్రాజెక్టు డైరెక్టరేట్ ఆన్ పౌల్ట్రీ (పీడీపీ) ని తిలకించడానికి వచ్చిన జాతీయ గిరిజన కమిషన్ బోర్డు సభ్యులు హుస్సేన్ నాయక్ ను బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహ్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్. యువమోర్చా రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి , రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు జి.బాబురావు, ఎస్టీ మోర్చా అధ్యక్షుడు ప్రకాశ్, డి.యాదగిరి లు కలసి సన్మానించారు.

– ప్రభాత ఉదయం, బుద్వేల్

## నేడు సావిత్రీ బాయి పూలే జయంతి



బుద్వేల్, జనవరి2(ప్రభాత ఉదయం): భారత దేశ మొదటి ఉపాద్యాయు రాలు, సంఘ సంస్కర్త సావిత్రీ భాయి పూలే జయంతి ని పురస్కరించుకుని రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు గల మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు కె.క్రిష్ణమచారి, ఎస్.యాదయ్య ముదిరాజ్, పోతురాజు యాదయ్య , పచ్చ నర్సింగ్ రావు లు ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటలకు ఈ కార్యక్రమం ఉ ంటుందన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవ కమిటీ నిర్వాహకులు, వివిధ పార్టీల నాయకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ కార్యకర్తలు ఒత్తిడి తీసుకురావాలి: పట్లోళ్ల కార్తీకరెడ్డి



రాజేంద్రనగర్ సర్కిల్ బీఆర్ఎస్ నాయకులతో కలసి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజక వర్గ ఇంచార్జి పి కార్తీక్ రెడ్డి


పి. కార్తీక్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్ తదితరులు

బుద్వేల్, జనవరి2(ప్రభాత ఉదయం): కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వం పై ఒత్తిడి తేవాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జీ పట్లోళ్ల కార్తీకరెడ్డి అన్నారు. గురువారం తనను కలసిన రాజేంద్రనగర్ సర్కిల్ బీఆర్ఎస్ నాయకులతో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. బీఆర్ఎస్ కార్యకర ల అద్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. నిరం తరం ప్రజల మద్యలో ఉ ండి వారి సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ కార్యకర్తలు పనిచేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేశ్, నాయకులు అక్కెం రాఘవేందర్ యాదవ్, లక్ష్మీరాజ్, పోరెడి ధర్మారెడ్డి, దుర్గేశ్, సరిత, జహీర్, ముక్రం ఖాన్, అరుణ్ ముదిరాజ్, మైసిరెడ్డి, భగవాన్ దాస్ , సురేశ్, పటేల్, ఉప్పల్ శ్రీసు, కార్తీక్ ముదిరాజ్, ఆశోక్ కుమార్, మహేశ్, రాయుడు, రాజ్ కుమార్. రిషీ లు పాల్గొన్నారు.

### బుద్వేల్‌లో పెంటయ్య గౌడ్ సంతాప సభలో పాల్గొన్న కార్తీక్ రెడ్డి

బుద్వేల్‌కు చెందిన ఎ. పెంటయ్య గౌడ్ సంతాప సభ గురువారం ఆయన నివాసంలో జరిగింది. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకుడు పి.కార్తీక్ రెడ్డి హాజరై పెంటయ్య గౌడ్ కుమారుడు తానేషా గౌడ్ అతని సోదరుణ్ణి పరమార్శించారు.


తానేషా గౌడ్‌ను పరమార్శిస్తున్న పి. కార్తీక్ రెడ్డి



## నూతన సంవత్సరంలో విజయాలు, సుఖ సంతోషాలతో ఉండాలి

### ఎస్ ఈ శ్రీరామ్మోహన్

రాజేంద్రనగర్, జనవరి 2(ప్రభాత ఉదయం) నూతన సంవత్సరం 25 లో విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు సంస్థ అభ్యున్నతి కోసం పనిచేయడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ విజయాలు, సుఖ సంతోషాలతో ముందుకు సాగాలని విద్యుత్ రాజేంద్రనగర్ సర్కిల్ ఎస్ ఈ శ్రీరామ్మోహన్ అన్నారు. గురువారం నానల్ నగర్ చౌరస్తాలో గల సర్కిల్ కార్యాలయంలో విద్యుత్ ఉద్యోగుల 1104 యూనియన్ ప్రతినిధులు ఎస్ ఈ శ్రీరామ్ మోహన్ కలిసి సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా రాజేంద్రనగర్ విద్యుత్ డి ఈ పి రత్నాకర్ రావు కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ లో అసిస్టెంట్ ఇంజనీర్ రవీందర్ తో కలిసి నూతన సంవత్సర వేడుకలు యూనియన్ నాయకులు జరుపుకున్నారు. విద్యుత్ ఉద్యోగుల సంఘం నేత ఎం భాస్కర్ రెడ్డి ను కలిసి యూనియన్ ప్రతినిధులు నూతన సంవత్సర వేడుకలు జరుపుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. రాజేంద్ర నగర్ సర్కిల్ ఎస్ ఇ శ్రీరామ్ మోహన్, పి ఓ బిందు లకు యూనియన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజేంద్ర నగర్ సర్కిల్ ప్రెసిడెంట్ సయ్యద్ సుజత్ హుస్సేన్,సర్కిల్ సెక్రటరీ లక్ష్మి నారాయణ గౌడ్, అడిషనల్ సెక్రటరీ వేణు,వర్కింగ్ ప్రెసిడెంట్ శేషు నాయుడు , కార్యవర్గ సభ్యులు, ఎం ఆర్ టి డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు, రాజేంద్ర నగర్ , కందుకూరు, శాద్ నగర్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు, బాడీ, సర్కిల్ మెంబెర్స్, సర్కిల్ యూనిట్ సభ్యులు , రాజేంద్రనగర్ డివిజన్ 1104 యూనియన్ అధ్యక్షుడు శ్రీహరి, డివిజన్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ అజీమ్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి వి బాబు రావు , కంపెనీ ప్రతినిధులు నరేంద్ర, ట్రెజరర్ వర ప్రసాద్. సినియర్ నాయకుడు రహీం, సయ్యద్ అహమ్మద్, శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్ రావు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.


చదరంగం పోటీలలో పాల్గొన్న విద్యార్థులు

## ఎత్తుకుపై ఎత్తే చదరంగం

బుద్వేల్, డిసెంబరు2 (ప్రభాత ఉదయం): ఎత్తుకు పై ఎత్తు వేస్తేనే చదరంగంలో రాణిం చగలరని రాజేంద్రనగర్ మండల గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం అద్యక్షులు ఎం.ప్రభాకర చారి, ప్రధాన కార్యదర్శి జి.శరవణ్ కుమార్ విద్యార్థులకు సూచించారు. గురువారం సిక్ చావునిలోని గురునానక్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రాజేంద్రనగర్ మం డల స్థాయి చదరంగం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాచరిక పాలనలో రాజ్యం రాజును తన భటులతో, ఇతర రాజ్యం సైన్యంతో ఏ విదంగా కట్టడి చేసే వారో నేడు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన చెస్ క్రీడ ఉదహరిస్తుందన్నారు. ఈ పోటీలను గుర్తింపు పొం దిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం రంగారెడ్డి జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ ఎ.యాదగిరి, మండల సంఘం కోశాధికారి ఎస్ఆర్ రజనీకాంత్, క్రీడలు, సాంస్కృతిక విభాగాల కార్యదర్శులు వేణుగోపాల్, బోయ లక్ష్మణ్ లు పర్యవేక్షించారు. చదరంగం ఆటలో మేధాశక్తిని ఉపయోగించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల కరస్పాండెట్లు బి. భాస్కర్, రాజేంద్రప్రసాద్. కరుణాకర్, మదుసూదన్, మహ్మద్ వాజీద్, శేషు, సరేందర్, తదితరులు పాల్గొన్నారు.


టీయుడబ్ల్యూజే డైరీని ఆవిష్కరిస్తున్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## టీయూడబ్ల్యూజే డైరీని ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

బుద్వేల్, జనవరి 2(ప్రభాత ఉదయం): సమగ్ర మీడియా సమాచారంతో, దాదాపు నలభై యేండ్లుగా ప్రతి ఏటా జనవరి మొదటి వారంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) సంఘ ఆనవాయితీగా డైరీని ఆవిష్కరిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా 2025 మీడియా డైరీని గురువారం నాడు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సచివాలయంలోని తన ఛాంబర్ లో సమాచార శాఖ కమిషనర్ ఎస్. హరీష్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐజేయు మాజీ అధ్యక్షులు దేవులపల్లి అమర్, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ, ఐజేయు జాతీయ కార్యదర్శి వై. నరేందర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు కె. సత్యనారాయణ, టీయూడబ్ల్యూజే ఉప ప్రధాన కార్యదర్శి కల్మూరి రాములు, కార్యదర్శి కె. శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారి యం.వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రాజేష్, బి. కిరణ్, గౌస్ మోహియుద్దీన్, అనీల్, హెచ్.యూ.జే అధ్యక్ష, కార్యదర్శులు శిగా శంకర్ గౌడ్, హమీద్ షౌకత్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డికి, సమాచార శాఖ కమిషనర్ హరీష్ కు యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె. విరాహత్ అలీ, కె. రాం నారాయణలు పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బి. జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు. చిత్రంలో కె. నాగేం దర్ రెడ్డి, చందు యాదవ్, అకాశ్ కుమార్, మహేశ్ కుమార్ తదితరులు.

- ప్రభాత ఉదయం, బుద్వేల్

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక



## ఆర్థిక ఇబ్బందులకు గురి చేయవద్దు

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 2 (ప్రభాత ఉదయం)కార్మికులను ఆర్థిక ఇబ్బందులకు గురి చేయకుండా, నూతన రేట్ల పెంపు జీవో విడుదల చేసి,పెంచిన రేట్లను అమలు చేసి వారికి న్యాయం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు. గురువారం గద్వాల స్టాక్ పాయింట్ వద్ద సమ్మె చేస్తున్న సివిల్ సప్లై హమాలి కార్మికుల నిరవధిక సమ్మె శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పౌర సరఫరా సంస్థ లో పని చేస్తున్న సివిల్ సప్లై హమాలి కార్మికులు పోరాటాలు చేసిన సందర్భంగా బోనస్ రూ.6500 నుండి రూ.7500 పెంచి ఇస్తామని,నూతన రేట్ల అమలు తదితర అనేక హామీలను ప్రభుత్వం ఇచ్చిందని అన్నారు. హామీ ఇచ్చి మూడు నెలలు పూర్తయిన ఇప్పటి వరకు కనీసం జీవో విడుదల చేయలేదని విమర్శించారు కార్మికులు చిందించిన చెమట ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా పంపిణీ వ్యవస్థ పటిష్టంగా నడుస్తుందని అటువంటి వారికి న్యాయం చేయవలసింది పోయి వారిని ఇంకా శ్రమ దోపిడి గురి చేయడం సరైంది కాదన్నారు. కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేసేంత వరకు సమ్మె కొనసాగిస్తామని,ప్రభుత్వం తక్షణమే కార్మిక సంఘాలను చర్చలకు ఆహ్వానించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై హమాలి కార్మికుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శివ కృష్ణ నాయకులు నరేష్, గోవిందు, ఆంజనేయులు, నంద కిషోర్, సహదేవుడు, మల్లన్న, చిన్న హనుమన్న, సాయమ్మ , నవీన్ తదితరులు పాల్గొన్నారు.



మంత్రి శ్రీధర్ బాబుకు పుష్పగుచ్చం అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

## మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వక కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన శేరి సతీష్ రెడ్డి

కూకట్‌పల్లి, జనవరి 2 (ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ, రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి గురువారం బంజారాహిల్స్ లోని మంత్రుల సముదాయం నందు గల వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి పూల మొక్కను అందజేసి మంత్రి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బి.సంజీవరావు డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్ కుమార్, మేకల మైకల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పనింద్ర కుమార్, కూకట్ పల్లి మాజీ ఉపాధ్యక్షులు రేష్మ, విజయమ్మ, శ్రీధర్ చారి, బాబురావు, రామకృష్ణారెడ్డి, గిరి నాయుడు, రాజు, ప్రకాష్, వెంకటేష్ గౌడ్, పలువురు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు, మంత్రి వారిని ఆప్యాయంగా పలకరించి అభినందనలు తెలిపారు. పార్టీని మరింత అభివృద్ధి కోసం ప్రతి నాయకులు కార్యకర్తలు శక్తివంతన లేకుండా కృషి చేయాలన్నారు. అదేవిధంగా నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి మంత్రి తో ప్రత్యేక సమావేశం నియోజకవర్గంలోని పలు సమస్యలను, పలు అభివృద్ధి పనుల గురించి వారి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారని వారన్నారు.



## సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్తుని మర్యాదపూర్వకంగా కలిసిన జనంపల్లి పురేందర్ రెడ్డి

కూకట్‌పల్లి, జనవరి 2 (ప్రభాత ఉదయం) నూతన సంవత్సర శుభ సందర్భంగా కూకట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్తు, ఎస్ఐలు రామకృష్ణ, సంజీవ లను రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చెన్నంపల్లి పురేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ని రాష్ట్ర పి ఎస్ సి చైర్మన్ ని వనపర్తి జిల్లా కురుమూర్తి స్వామి దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ జనంపల్లి శ్రీనివాస్ రెడ్డి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సీఐ ముత్తు మాట్లాడుతూ నూతన సంవత్సరం అందరికీ ఆరోగ్యం, అష్ట ఐశ్వర్యాలతో అందరూ బాగుండాలని భగవంతుని మనసు పూర్తిగా కోరుచున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ శ్రీధర్ రావు, ఆరు ప్రసాద్, శ్రీనివాసరావు, రామరాజు, జి ప్రసాద్, ఎస్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## వార్డు కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన గద్వాల మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి2(ప్రభాత ఉదయం)గద్వాల మున్సిపాలిటి పరిధిలోని 14వ వార్డు గంజిపేటలో వార్డు కమ్యూనిటి భవన నిర్మాణానికి గురువారం గద్వాల మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్, 14 వ వార్డు కౌన్సిలర్ గంజిపేట శంకర్ లు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వార్డ్ కమ్యూనిటి భవన నిర్మాణం పనులను త్వరలోనే పూర్తి చేసి కార్మికులకు అందుబాటులో తీసుకురావాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దశరథం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంజిపేట బి.తిమ్మన్న, నాయకులు దినేష్, గంజిపేట వంశీ, ఎమ్మార్పీఎస్ కో కన్వీనర్ పరశురాం, భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో 3వ బహుమతి సాదించిన క్రీడాకారులను అభినందించిన జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు బండల వెంకట రాములు

### సీఎం కప్‌లో ప్రతిభ చాటిన జోగులాంబ గద్వాల జిల్లా ఫుట్బాల్ క్రీడాకారులు



గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 2(ప్రభాత ఉదయం) సీఎం కప్ గత మూడురోజుల నుండి హకీం పేట్ స్పోర్ట్స్ స్కూల్ గ్రౌండ్ లో జరిగిన ఫుట్బాల్ మ్యాచ్ లో జోగులాంబ గద్వాల జిల్లా మూడో స్థానం సాధించింది. సీఎం కప్ లో మొత్తం 33 జిల్లాలు పాల్గొనడం జరిగింది..అందులో 3వ బహుమతి సాధించి చక్కటి క్రీడను ప్రదర్శించిన టీం సభ్యులకు ఫుట్బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బండల వెంకట రాములు సెక్రెటరీ విజయ్ కుమార్ ట్రెజరర్ త్యాగరాజు ,ప్యాట్రన్ నరసింహ రాజు ,సీనియర్ క్రీడాకారులు ఇండిక శివ, జగన్, అభినందించారు.. 3వ బహుమతి రావడానికి గోల్ సాధించిన క్రీడాకారులకు సర్కిల్ ఇన్ స్పెక్టర్ నరసింహ రాజు ఫుట్ బాల్ కిట్టు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు రాజారెడ్డి, స్వామి,చిన్న, సతీష్, కమ్మ సత్తి, పరుష తదితరులు ఉన్నారు.



నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న వ్యక్తి కీర్తి టైల్స్ అధినేత సుజాత వెంకటేశ్వర్ రెడ్డి

## మార్కెట్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా కీర్తి షాపింగ్ మాల్‌లో వస్త్రాలు

### 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన కీర్తి షాపింగ్ మాల్ ఎండీ సుజాత వెంకటేశ్వర్‌రెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 2(ప్రభాత ఉదయం) సమాజంలో వేగంగా వస్తున్న మార్కెట్‌కు అనుగుణంగా వస్త్రాలను అందుబాటులో ఉంచి నాణ్యమైన వస్త్రాలు అందిస్తున్నామని కీర్తి షాపింగ్ మాల్‌లో ఎండీ సుజాత వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను గద్వాల పట్టణంలోని కీర్తి షాపింగ్ మాల్ లో ఎండీ సుజాత వెంకటేశ్వర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ %ౌ%అందరికీ తెలిసే విధంగా సెలవులు, పండగల వివరాలతో కూడిన క్యాలెండర్ రూపొందించి, ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. మన తెలంగాణ దిన పత్రిక పాఠకులకు, కీర్తిషాపింగ్ మాల్ కష్టమర్లకు,జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. క్యాలెండర్ డిజైన్ బావుందంటూ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు చుక్క సుదర్శన్ రెడ్డి, మహబూబ్ పాష, షాపింగ్ మాల్ నిర్వాహకులు చంద్రశేఖర్ భారతి, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.




ట్రాఫిక్ సూచికల ను చూపిస్తున్న రవాణా శాఖ అధికారి వాసుదేవరావు

## వాహనదారులు విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

### వెహికిల్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు

### ఈనెల చివరి వరకు రవాణా శాఖ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత 2025 మాసోత్సవాలు

### ట్రాఫిక్ రూల్స్‌ని పాటిద్దాం - రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం

పెబ్బేర్.జనవరి 02 (ప్రభాత ఉదయం) ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రమాదాల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వెహికిల్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు అన్నారు. గురువారం వనపర్తి జిల్లా పెబ్బేరు మోటార్ వాహనాల తనిఖీ అధికారి యూనిట్ కార్యాలయం లో వెహికిల్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాసు దేవరావు మాట్లాడుతూ మాట్లాడుతూ...ఈ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు జనవరి ఒకటో నుండి ఈనెల 31వ తేదీ వరకు కొనసాగుతాయన్నారు. గవర్నమెంట్ మోడల్ స్కూల్ విద్యార్థులు రోడ్డు భద్రత గురించి ప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ఆరవ తేదీ నుండి రోజు మోడల్ స్కూల్ లో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు ఘనంగా నిర్వహిస్తామన్నారు.

ట్రాఫిక్ రూల్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు




## సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు



నూతన సంవత్సర వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న కలెక్టర్ సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 2(ప్రభాత ఉదయం) ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా అన్ని శాఖల అధికారులు సమిష్టి కృషితో పని చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. గురువారం ఐ.డి.ఓ.సి సమావేశం హాల్ లో నిర్వహించిన నూతన సంవత్సరం వేడుకల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ...జిల్లా ప్రజలందరికీ 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరంలో జిల్లా అభివృద్ధికి కొత్త ఉత్సాహంతో అన్ని శాఖల అధికారులు పని చేయాలన్నారు. గత ఏడాది తనకు జిల్లాలో పూర్తి చేసిన తొలిసంవత్సరంగా చాలా విలువైన అనుభవాలను అందించిందని తెలిపారు. గత ఏడాది ప్రారంభ స్థాయి నుండి నేర్చుకోవడం జరిగిందని, ఇప్పుడు మరో సంవత్సరం కోసం ప్రణాళికతో, కట్టుదిట్టమైన లక్ష్యాలతో పనిచేస్తామన్నారు. 2024లో వెనుకబడ్డ అంశాలను దృష్టిలో ఉంచుకొని, ఈ ఏడాదికి సమగ్ర ప్రణాళికలతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ఒక ఫైల్ కేవలం పత్రం కాదని,అది ఒక జీవితమని ప్రతి ఫైల్ వెనుక ఉన్న భావాలు,అవసరాలు గుర్తించి, నిబంధనలతో పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరే విధంగా, ప్రతి అధికారి తన పాత్రను జవాబుదారీతనంతో విధులను నిర్వర్తించాలని అన్నారు. సృజనాత్మక ఆలోచనలతో, టెక్నాలజీని సమర్థంగా ఉపయోగించి,వేగంగా,నాణ్యతతో ప్రజలకు సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు చేస్తున్న సేవలు దైవ కార్యమని, అధికారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నూతన సంవత్సరంలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, ఆకాంక్షలతో ముందుకు సాగాలని మరింత పట్టుదలతో పని చేయాలన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా అధికారులలో కలసి కలెక్టర్ కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగా రావు, ఆర్డీఓ శ్రీనివాస రావు,ఎ.ఓ. వీర భద్రప్ప, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


## స్థానిక కార్మికులకు ఉపాధి కల్పించాలి

### గోదాం కార్మికుల సమస్యలపై రాజకీయం సరికాదు

### గోదాంలో ప్రత్యక్షంగా,పరోక్షంగా 2వేల కుటుంబాలకు ఉపాధి

### త్వరలో కార్మికుల యూనియన్ ఏర్పాటు చేసి వారికి అండగా ఉంటాం

### నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్



గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి2(ప్రభాత ఉదయం) గద్వాల మండలంలోని పూడూరు గ్రామ సమీపంలో ఉన్న ప్రభుత్వ గోదాములలో స్థానిక కార్మికులకు కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కార్మికులను తీసుకొచ్చి స్థానిక కార్మికులకు అన్యాయం చేస్తున్నారని స్థానికులకు మాత్రమే ఇక్కడ పని కల్పించాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం పూడూరు గోదాం వద్ద హమాలీలు ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పూడూరు, ఎర్రవల్లి,జమ్మిచేడు, మేలచెరువు, జంగంపల్లి, కొండపల్లి తదితర గ్రామాలకు చెందిన సుమారు 600 మంది కార్మికుల నుండి గతంలో ఉపాధి కల్పిస్తామని ఒక్కొక్కరి నుంచి రూ. 40 వేల నుండి లక్ష రూపాయల వసూళ్లు చేశారన్నారు. స్థానిక గోదాములు ప్రారంభమవుతే అందరికీ పని కల్పిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేశారని ఆరోపించారు. ప్రస్తుతం స్థానికుల కాకుండా ఇతర రాష్ట్రాలకు చెందిన వారికి ఉపాధి కల్పించారని అన్నారు. రాజకీయ కుట్రలతో ఇన్ని సంవత్సరాలు గోదాములను నడవకుండా చేశారని ప్రస్తుతం అన్ని సమస్యలను పరిష్కారం చేసుకొని చట్టబద్ధంగా ప్రారంభమైన గోదామును కొంత మంది రాజకీయ కుట్రతో అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని న్యాయపరంగా సక్రమంగా ఉన్నప్పుడు ఎందుకు అడ్డుకుంటున్నారో దీనికి సమాధానం చెప్పాలన్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా రెండు వేల కుటుంబాలకు ఉపాధి లభిస్తుందని అట్లాంటి గోదామును కేవలం రాజకీయ కుట్రతో అడ్డుకోవడం తగదని హెచ్చరించారు. గతంలో స్థానిక గ్రామాలకు చెందిన కార్మికులు అనేక రకాలుగా ఇబ్బందులు పడి ఇక్కడ గోదాము వస్తే మాకు ఉపాధి దొరుకుతుందన్న ఆశతో డబ్బులు కట్టి 14 సంవత్సరాలు కావస్తున్న ఇప్పటి వరకు ఉపాధి లభించడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వీరికి ఉపాధి కల్పించేలా యాజమాన్యంపై నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పోరాడి సాధించుకుంటామన్నారు. జిల్లాలోనే అత్యధికంగా ఉపాధి కల్పించే ఈ గోదాములను కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా స్థానికులకు ప్రజలందరికీ ఉందన్నారు. గోదాంలో పనిచేస్తున్న కార్మికులకు త్వరలో కార్మికుల యూనియన్ ఏర్పాటు చేసి అండగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేంత వరకు పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, కార్మికులు అశోక్,దేవకుమార్, ఆంజనేయులు,మహేష్, ప్రభాకర్,బాలరాజు, నరసింహులు, పరశురాముడు రామకృష్ణ,సురేష్,ఎర్రవల్లి బాలరాజు, రాముడు, పూడూరు బాబు, ధోని నాయకులు పాల్గొన్నారు.



## ఎస్ఎస్ఏ ఉద్యోగుల వంటావార్పు

గద్వాల టౌన్, జనవరి 2(ప్రభాత ఉదయం) సమస్యలు పరిష్కరించాలని సమగ్ర శిక్షా అభియాన్(ఎస్ఎస్ఏ) ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారంతో 24వ రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా గద్వాలలోని స్మృతి వనం వద్ద ఏర్పాటు చేసిన దీక్షా శిభిరం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వంటావార్పు నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఎస్ఏ జేఏసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, ఉద్యోగులు మాట్లడుతూ ఇరవై ఏళ్లుగా సమగ్ర శిక్షా ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారన్నారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు. ఉద్యోగ భద్రతతో పాటు, కనీస వేతనం అమలు చేయాలన్నారు. హెల్త్ కార్డులు, సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. అంతకుముందు దీక్ష శిభిరానికి చేరుకున్న ఎంఈఓలు, ఉపాధ్యాయులు, కేజీబీవి ఉద్యోగులు, మద్దతు తెలిపి ఎస్ఎస్ఏ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు ను కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న రాజేంద్రనగర్ సర్కిల్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రావుల జంగయ్య.

బుద్వేల్, ప్రభాత ఉదయం

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. “RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608